రూ.23 వేల వ్యయంతో పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పరీక్ష అట్టలను 23 వేల ఎనిమిది వందల యాభై రూపాయల వ్యయంతో విశాఖపట్నంకు చెందిన దాతలు మంగళవారం నాడు అందజేశారు. పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న 196 మంది విద్యార్థిని విద్యార్థులకు విశాఖపట్నం నాకు చెందిన నహరా శెట్టి లలిత కుమారి, దివ్య, రమేష్ లు అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే చంద్రశేఖర్ కుమార్ సారథ్యంలో విద్యార్థులకు ఉచితంగా అట్టలు అందజేయగా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్సిసి అధికారి మామిడి శ్రీనివాసరావు పీఈటి స్వరూప్ ఉపాధ్యాయులు శర్మ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలపై గ్రీన్, రోడ్, లేబర్ టాక్స్‌లతో డ్రైవర్ల రక్తం పీల్చేస్తారా..

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం టాటా మ్యాజిక్, ఆటో, పాసింజర్ వాహనాల పై గ్రీన్, రోడ్, లేబర్ టాక్స్ లు వేస్తూ టాక్సు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ భారీగా పెంచి డ్రైవర్ల రక్తాన్ని పిల్చేస్తూ రక్తమాంసాలతో కూటమి పాలకుల దాహం తీర్చుకుంటారా అని ఎఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఉదయం ఎ.పి ఆటో, టాటా మేజిక్ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో 2025 ఫిబ్రవరి 24 నుండి జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు ఎన్నికలలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 మార్చి 4 న రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులు నిరసనలు చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా విజయనగరం మయూర జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. అనంతరం బుగత అశోక్ మీడియాలో ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో గానీ నేడు అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కనీసం మోటార్ వెహికల్ డ్రైవర్ల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంలోనే ఆటో అండ్ మోటార్ కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తేట తెల్లమవుతందని మండిపడ్డారు. ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక భారాలతో రాబడి లేక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క టాక్స్ ల పేరుతోనూ, టోల్ గేట్ల వసూళ్ళ దందాలతోనూ డ్రైవర్ల రక్తాన్ని పీల్చుకుని ప్రభుత్వాలు దాహం తీర్చుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోపక్క పుండు మీద కారం చల్లినట్టు ర్యాపిడో, ఒలా యాప్ లను తెచ్చి డ్రైవర్ల పొట్టలు కొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. జొన్నాడ టోల్ గేట్ వ్యతిరేక పోరాటంలో నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామ్యం అయ్యి ఆ టోల్ గేట్ ను రద్దు చేసి అవుటర్ రింగ్ రోడ్డులో మార్పు చేస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు అమలు జరపలేదని ప్రశ్నించారు. ఇది చాలదు అన్నట్టు మానాపురం దగ్గరలో కూడా టోల్ గేట్ ఏర్పాటు చేయడానికి సిద్ధం అవ్వడం అంటే దారి దోపిడీదారులుగా ప్రభుత్వాల ఆలోచనలు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న డ్రైవర్ కార్మిక వ్యతిరేక విధానాల వలన అధిక వడ్డీలకు అప్పులు చేసి ఫైనాన్స్ వాళ్ళ దగ్గర లక్షలాది మంది ఆటో, టాటా మేజిక్ వాహనాలు కొనుక్కుని నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్లు అందరూ రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలి, వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఆర్ ఎస్ 124(%వ%) నోటిఫికేషన్ 8 94 నోటిఫికేషన్ డ్రైవర్లకు ఉపాధి లేకుండా చేసే 2023 నూతన మోటారు యాక్ట్ చట్టం 106(1)(2) ను రద్దు చేయాలని, టాటా మ్యాజిక్ వ్యానులు కార్లు జీపులపై భారీగా పెంచిన రోడ్ టాక్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, గ్రీన్ టాక్స్, లేబర్ టాక్స్, టోల్గేట్ ఫీజులను 30 శాతానికి తగ్గించి డ్రైవర్ల పిల్లలకు విద్యా కానుక వెంటనే ఇవ్వాలి. ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు. అవసరం లేని చోట టోల్ గేట్లను ఎత్తివేయాలని, టోల్ గేట్ రుసుము తగ్గించాలని డిమాండ్. మోటార్ కార్మికుల పై ఆర్థిక భారాలు వేసే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్తు, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి డ్రైవర్ల కుటుంబాలకి బ్రతుకు రక్షణ కల్పించాలన్నారు. అచ్యుతాపురం ఎఫ్.సి ను ప్రైవేటోళ్ళకి అప్పగించాలని ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యలు పరిష్కారం లేనివక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్ .రంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. టాటా మ్యాజిక్ వాహనాలపై భారీగా పెంచిన విజయనగరం వ్యానులు ఆటోలకి పార్కింగ్ స్టాండ్లు ఏర్పాటు చేయాలని పెంచిన డీజిల్ పెట్రోల్ విడిభాగాల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. టోల్ పంజా ఫీజులు మరియు జీఎస్టి పన్నులను రద్దుచేసి రవాణా రంగాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, జిల్లా కార్యదర్శి పురం అప్పారావు, యూనియన్ గౌరవాధ్యక్షుడు పి. ఈశ్వరరావు, అధ్యక్షుడు ఎమ్.చంద్ర, ఉపాధ్యక్షుడు బి.చిన్న, కార్యదర్శి బి. సంతోష్ కుమార్, కోశాధికారి పి.సుధ, సభ్యులు టీ. తిరుపతిరావు మరియు మెక్సీ క్యాబ్, ఆటో, జీపు, ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసులు నాయుడు ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటిసారిగా చీపురుపల్లి లో శ్రీ శ్రీ శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారిని దర్శించు ఉన్నారు. మంగళవారం స్థానిక అమ్మవారు ఆలయము నందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ప్రధానార్చకులు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడుకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చీపురుపల్లిలో గల పలువురు ఉపాధ్యా యులు గాదె శ్రీనివాసులు నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి. రవీంద్ర నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎస్.రమేష్ నాయుడు ఎం.జగన్నాథం, గంగుబిల్లి సత్యనారాయణ, కంది గోపి, విశ్వేశ్వరరావు, వెంకటమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి బాటలో యువత పయనించాలి

అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి

అవంతి నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ సదస్సు ప్రారంభం

విశాలాంధ్ర - భోగాపురం : యువత ఉద్యోగ నైపుణ్యాలను పెంచుకున్నప్పుడే అనేక రంగాలలో విస్తృత స్థాయిలో ఉన్న ఉద్యోగాలు సాధించవచ్చని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బసవ పాలెం గ్రామంలో ఉన్న అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీలో నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ టెక్ విశిష్టత 2కె25 వైజ్ఞానిక కార్యక్రమాలు రెండు రోజులపాటు జరగనున్నాయి. ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లోని మూల సిద్ధాంతాలు వాటి ప్రయోగాత్మక నైపుణ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధన కోసంఆచరణాత్మక జ్ఞానం ముఖ్యమైనదని ఉద్ఘాటించారు. విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాల పరిజ్ఞానం కూడా కీలకమన్నారు. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని, 82 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ సాంకేతిక ఉత్సవంలో టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజంటేషన్స్, ఎక్స్పెర్ట్ టాక్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు పి సుజాత,ఆర్.వి. రాజకుమార్, డాక్టర్ వెంకటకృష్ణారావు,పి.త్రిమూర్తులు., శ్రీకృష్ణ చైతన్య ,ప్రధాన అను సంధానకర్తలగా ప్రొఫెసర్ టి.నారాయణ, డాక్టర్ భరణి చంద్రకుమార్, డాక్టర్ కే వెంకట కృష్ణారావ, అవంతి రీసెర్చ్ టెక్నాలజికల్ అకాడమీ ప్రిన్సిపల్ డాక్టర్ పి గోవింద్, ప్రతినిధి ముత్తం శెట్టి మహేష, హెచ్ ఆర్ డైరెక్టర్ ఏ.చంద్రశేఖర రావు, వైస్ ప్రిన్సిపల్ కే భాస్కర రావు అవంతి పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ మల్లేశం దొర, కళాశాల ఏవో జి అశోక్ కుమార్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, భోదన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - శృంగవరపు కోట : డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ కె. భీముడు డిమాండ్ చేశారు. వాహనమిత్ర 15 వేలు ఇవ్వాలని జి.ఓ.నెం.21 , 31 రద్దు చేయాలని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు నిర్వహించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పాత బస్టాండ్ వద్ద దేవి మండల ఆటో వవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునరాలోచన చేయాలని. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్, మోటారు కార్మికులకు వాహనమిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని, భారీగా జరిమానాలు పెంచే జి.ఓ. నెం.21, 31 రద్దు చేస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, డీజిలు పెట్రోలు ధరలు తగ్గిస్తామని, టాటా మ్యాజిక్ వ్యాన్లు, జీపులు, కార్లుకు గ్రీన్ ట్యాక్స్, లేబర్ ట్యాక్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, టోలేట్ ఫీజులు తగ్గిస్తామని హామీ ఇచ్చి, చంద్రబాబు అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను నమ్మించి మోసం చేశారని ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర శాసనసభ సమావేశాలలో ఆటో డ్రైవర్స్ , మోటారు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని . రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకం కింద ఆటోలు, వ్యాన్లు, కార్లు, జీపులు, ప్రవేటు ఫైనాన్సు నుండి అప్పులు తీసుకొని మారుమూల గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ ప్రభుత్వాలకు కోట్లరూపాయలు పన్నులు చెల్లిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న డ్రైవర్లకు కంటి మీద కునుకు లేకుండా చేసే నూతన చట్టాలు, జి.ఓ.లను రద్దు చేసి డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బి. సురేష్, వండు, జి కృష్ణ, టి.అయ్యంనాయుడు దేవి ఆటో వవర్కర్స్ యూనియన్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు డంపింగ్ యార్డులుగా మారాయి

నగరపాలక కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం : నగరంలో కొన్నిచోట్ల ఖాళీ స్థలాలు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయని ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావాలని విజయనగరం నగర పలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన భాగంగా 34 వ డివిజన్లో ఆయన పర్యటించారు. పారిశుధ్యం, వీధి దీపాలు, నీటి పంపిణీ, రహదారులు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలను గమనించారు. ఇందిరానగర్, శ్రీరామ్ కాలనీ, గోపాల్ నగర్, కల్యాణి నగర్, ప్రదీప్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకుని అవసరమైన సదుపాయాలు తక్షణమే కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఖాళీ స్థలాలు చెత్తాచెదారాలతో నిండి ఉండడానికి గమనించి వెంటనే ఆయా ప్రాంతాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఇందుకోసం ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రధాన కాలువలలో పూడిక చేరిపోడంతో వెంటనే తొలగించేందుకు కార్యచరణ సిద్ధం చేయాలని ప్రజారోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు డివిజన్ పర్యటనలు చేపడుతున్నామన్నారు. 34 వ డివిజన్లో పర్యటించిన తాము పారిశుధ్యలోపం ఉన్నట్టుగా గుర్తించామన్నారు. ఇందుకోసం ప్రత్యేక పారిశుధ్య బృందాలను రప్పించి యుద్ధ ప్రాతిపదికన పరిశుభ్రత కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. ప్రజలు కూడా ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

శానిటేషన్ ఫీజులు, పెనాల్టీ వసూలు పై ప్రత్యేక దృష్టి సారించండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ పరిధిలో సానిటరీ ఫీజులు, పెనాల్టీ ఫీజులు పూర్తిస్థాయిలో వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మెస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లతో రామా టాకీస్ రోడ్డు, శ్వేతా చలపతి స్కూలు, గౌడు వీధి, రావు వారి వీధి, గంగుల వీధి మరియు పాకీ వీధి ఏరియాలలో పర్యటించారు. మస్తరు కార్యాలయానికి హాజరై పారిశుధ్య కార్మికుల యొక్క మస్తరును పరిశీలించారు. అన్ని సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసి ఇంకనూ వసూలు కావలసిన ఫీజులను పెనాల్టీలతో సహా వసూలు చేయాలని ఆదేశించారు. తదుపరి రామా టాకీస్ రోడ్డు మరియు శ్వేతా చలపతి స్కూలు ఏరియాలలో రోడ్లపై చెత్తలు వేయకుండా చూడాలని కాలువలలో సిల్టు తొలగించాలని ఆదేశించారు. గౌడ వీధిలో నిర్మాణ దశలో ఉన్న ఇంటి వద్ద ఇంటి నిర్మాణ సామాగ్రి రోడ్డుపై వేసి ఉండటం చూసి ఇంటి యజమానికి నోటీసులు జారీ చేయాలని పాదచారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. గంగుల వీధి మరియు పాకీ వీధి ఏరియాలలో కులాయి లీకులను వెంటనే అరికట్టాలని పైప్ లైన్ ఫిట్టర్ అప్పారావు ను ఆదేశించారు.

గాదె ఎన్నికపై డోల మన్మద కుమార్ హర్షం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులనాయుడు పిఆర్టియు తరుపున పోటీ చేసి భారీ విజయం సాదించడంపై జిల్లా వైసీపీ ఉద్యోగులు, పెన్షనర్ల విభాగం అధ్యక్షుడు డోల మన్మదకుమార్ హర్షం వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన అభ్యర్థి రఘువర్మ హెూగపరాజయం ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమన్నారు. కూటమి నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా ఉపాధ్యాయులు దానిని తిప్పికొట్టి 9నెలల కూటమి ప్రభుత్వం పాలన పట్ల తమకున్న వ్యతిరేకతను ఓటు ద్వారా చూపించారన్నారు. ఎన్నికలముందు ఉద్యోగులకు, పెన్సనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు ఇస్తామని విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ ఉత్తరాంధ్రకు విద్యారంగంలో మంచి పేరు తేవాలని గాదె శ్రీనివాసులనాయుడును కోరారు.

భీమసింగి కార్మికులకి ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి కొండపల్లి భరోసా

విశాలాంధ్ర - జామి : జిల్లాలోని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర చిన్న, సూక్ష్మ, విదేశీ వ్యవహారాల, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు మంగళవారం లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి,సుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగ సంఘాల నేతల తో కలిసి విజయవాడ లోని మంత్రి కార్యాలయంలో సమావేశమయ్యారు. రైతుల,ఉద్యోగుల సమస్యలతో పాటు వారికి అందవలసిన పీఎఫ్,గ్రాట్యుటీ కోసం చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏటికొప్పాక, తాండవ,భీమసింగి సుగర్స్ కార్మికులకి చెల్లించాల్సిన బకాయిలకోసం తగిన చర్యలు తీసుకుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతి తీసుకొని తగిన చర్యలు వెంటనే తీసుకుంటామని కార్మిక సంఘాల నాయకులకి హామీ ఇచ్చారు, లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి మాట్లాడుతూ సక్రమంగా క్రసింగ్ జరుగుతున్న ఫ్యాక్టరీని గత ప్రభుత్వం లోని పెద్దలు అవగాహన లోపంతో మూసివేసి రైతులను, కార్మికులను రోడ్డున పడేసారని కూటమి ప్రభుత్వం ఫ్యాక్టరీ ని తిరిగి తెరిపించినా, లేక మరో విధంగా ఉపయోగించుకున్నా పర్లేదని, రైతులను,కార్మికుల ను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి పరిశ్రమల శాఖ యువరాజ్, కార్మిక సంఘాల నేతలు, తెలుగుదేశం పార్టీ నేతలు పొలుపర్తి స్వామినాయుడు,జాగరపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం : కంటోన్మెంట్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోవేడుకలు నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా మంగళవారం నాడు విజయనగరం ఐసిడిఎస్ పరిధిలో ఉన్న అయ్యన్నపేట అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అనురాధ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ తవిటి నాయుడు మాట్లాడుతూ మిల్లెట్స్ సంబంధిత మరియు బాలమృతంతో వివిధ రకాలు పిండివంటలు తయారుచేసి వాటి యొక్క ప్రాముఖ్యతను , మై ప్లేట్ అనే కాన్సెప్ట్ తో అన్ని రకాల పోషకాలు ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి అన్న విషయాన్ని తల్లులకు తెలియజేశారు. రంగాలలో ముందున్న మహిళలను గౌరవించడం, అదే విధంగా ప్రతి ఇంట్లో వారి బిడ్డ లకు బాలామృతంతోనే చక్కగా వివిధ రకాల వంటలు చేసి పెట్టాలన్నారు. పరిశుభ్రత కలిగి ఉండాలి అన్ని తెలియజేసేరు. వేడుకలలో మిల్లెట్స్, బాలామృతంతో వంటకాలను తయారు చేయించడం, జరిగినది అందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలోకి రావాలని ఆడపిల్లలందరినీ మంచి భవిష్యత్తు తీర్చి దిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పుష్ప, లక్ష్మి, రమణమ్మ, సాయి కుమారి, తల్లులు పాల్గొన్నారు.

వంగరలో ప్రకృతి వ్యవసాయ కూరగాయలు విక్రయం

విశాలాంధ్ర - వంగర : మండల కేంద్రం వంగరలో ప్రకృతి వ్యవసాయ కూరగాయలు విక్రయాలుజరిగాయి. మండల కేంద్రం వంగర ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కూరగాయలను మండలంలో మరువాడ లో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జి ఆర్నేపల్లి సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో ఎరువులు వేయకుండా మరువాడ, కింజంగి తదితర గ్రామాల రైతులు ద్వారా సాగు చేసి పండించిన కూరగాయల ను వంగర తీసుకు వచ్చి న అమ్మకాలు చేపట్టారు. కూరలను పలు గ్రామాల నుంచివచ్చినపలువురుతీసుకున్నారు. ఎలాంటి ఎరువులు పురుగు మందులు ఉపయోగించకుండా పండించిన ఈ కూరగాయల తోటకూర, జనపకూర, సొత్తిదుంపలు, అనబకాయలు, తదితర అనేక రకాల కూరలతో సహా ముద్దపప్పు విక్రయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పి వేమిరెడ్డి పోలినాయుడు తదితరులు ఈ విక్రయాల్లో పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర - పూసపాటిరేగ : గత 40 సంవత్సరాలు లో లేని విధంగా ఈ సంవత్సరం ఎండలు, ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలం లో అధికారులను గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.దీనితో మండల కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మంచి నీటి అవసరాల కోసం ఫోన్ 9948426197 కి కాల్ చేసి అధికారి రవి కి తెలియజేయాలని కోరారు. మండలంలోని పాడైపోయిన బోర్లను రిపేర్ చేయడానికి అవసరమైన చోట నీరు అందించడానికి క్రాస్ ప్రోగ్రాం ఈ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో రాధిక తెలిపారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులపై ఆర్డీఓ ఉదారత

పరిహారం అంశంలో భూములు కోల్పోయిన రైతులతో చర్చ

విశాలాంధ్ర- కొత్తవలస : విశాఖపట్నం నుంచి రాయపూర్ ఎన్.హెచ్ 130 సీడీ గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి అభివృద్ధిలో భాగంగా మండలంలోని చిన్నిపాలెం రెవిన్యూ పరిధిలో భూములు కోల్పోయిన బాదిత జిరాయితీ రైతులపై ఆర్డీఓ దాట్ల కీర్తి తన ఉదారతను చాటుకున్నారు. కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంటరావుతో పాటూ కార్యాలయంలో మంగళవారం పరిహారం పెంపు, అనుభవంలో ఉన్న రైతులందరికీ న్యాయం చేయాలనే సుదీర్ఘకాలంగా ఇక్కడ కొనసాగుతున్న అంశంపై భూములు కోల్పోయిన రైతులతో ఆర్డీఓ చర్చించారు. ప్రభుత్వ ఆదేశాలు, నిభందనల మేరకు మంజూరైన పరిహారం తీసుకుని, రైతులు అభివృద్ధికి సహకరించాలని కోరారు. పరిహారం పెంపు అంశంపై కలెక్టర్ కు నివేదించి న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. రైతులకు స్థానికంగా ఉన్న ఇబ్బందులపై ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని రైతులు ఈ సందర్భంగా ఆర్డీఓకు మొరపెట్టుకున్నారు. చిన్నిపాలెం రెవిన్యూ పరిధిలో 11గ్రామాలకు చెందిన 300మంది రైతులు సుమారు 100 సంవత్సరాలుగా సాగులో ఉంటూ.. ప్రస్తుతం భూములు కోల్పోవడంతో నిరాధారులయ్యారని వారు పేర్కొన్నారు. ఇనాందారుల నుంచి రైతులు కొనుగోలు చేసిన క్రయచీటిలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, సాగు అడంగల్, శిస్తు రసీదులను పరిగణలోకి తీసుకుని అర్హత కలిగిన ప్రతీఒక్క రైతు పేరుమీద సాగు నమోదుచేసి, రికార్డ్ హక్కులు కల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో తమటపు అప్పారావు(వరహాలు), మొయ్యి దేముడుబాబు, సింగంపల్లి గణేష్, బాదిరెడ్డి వెంకటరమణ, సిమ్మ కన్నయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

కూటమి పాలనకు ఉత్తరాంధ్ర ఫలితం చెంపపెట్టు

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం వైసిపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఓటమిని అంగీకరించలేక గెలిచిన అభ్యర్థి తమ అభ్యర్థిని కోటమనేతలు సిగ్గు లేకుండా చెప్పుకున్నారని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా వేధిస్తున్న ప్రభుత్వాన్ని ఉపాధ్యాయులు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు గెలిచిన అభ్యర్థి మా అభ్యర్థి అని మంత్రి అచ్చం నాయుడు లాంటి సీనియర్ నాయకులు అనడం ఎంత విడ్డూరమని అన్నారు. 9 నెలల కూటమి ప్రభుత్వంపై ఉపాధ్యాయులు లో వచ్చిన వ్యతిరేకతకి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తొమ్మిది నెలల్లో ఉద్యోగుల ఇచ్చిన దివ్య బకాయిలు . ఐ ఆర్ లో ఇవ్వలేదు పింఛన్ విధానం పై ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు అన్నారు. ప్రజలు పరిస్థితులను గమనిస్తున్నారని పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లు మాత్రం పట్టం కట్టారని ఎందుకంటే నిరుద్యోగ భృతి ఇస్తారా ఎవరో అని అన్నారు. టిడిపి ప్రభుత్వానిది రెండు నాలుగు అని మండిపడ్డారు ఈ సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, జడ్పిటిసి గార తౌడు, పార్టీ నాయకులు మండల సురేష్, పి అప్పలనాయుడు, బెల్లా న త్రినాధ రావు, రమణ పాల్గొన్నారు

త్రాగునీటి సమస్యల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - భోగాపురం : త్రాగునీరు సమస్యలు సత్వర పరిష్కారం కోసం మండల పరిషత్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎంపిడిఒ గాయత్రి తెలిపారు . మండల పరిధిలో త్రాగు నీటి సమస్యలపై ప్రజలు ఈ కంట్రోల్ రూమ్ నకు ఫిర్యాదు చేసిన వెంటనే తగు చర్యలు చేపట్టి త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.మండల పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే 9394732327 ఫోన్ కాల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల నిర్వహణపై ఆర్డీవో పరిశీలన

విశాలాంధ్ర - బొబ్బిలి : ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై రెవిన్యూ డివిజనల్ అధికారి జెవిఎస్ఎస్.రామ్మోహన్ రావు పట్టణంలో వాసు జూనియర్ కళాశాలలో, గాయత్రి డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాలను పరిశీలన చేశారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి జే వి ఎస్ కే రామ్మోహన్ రావు ఆదేశించారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ ఎం.శ్రీను పాల్గొన్నారు.

ఆ తల్లి చల్లని దీవెనలు ప్రజలకు ఉండాలి : ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఉత్తరాంధ్ర కల్పవల్లి కోరిన కోరికలు తీర్చే తల్లి శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని విజయనగరం పార్లమెంటు సభ్యులు కలి శెట్టి అప్పలనాయుడు దంపతులు, విజయనగరం బొబ్బిలి మాజీ పార్లమెంటు సభ్యులు బొత్స ఝాన్సీ లక్ష్మి లు కోరారు. మంగళవారం విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పలనాయుడు కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం ఈవో శ్రీనివాస్ అప్పలనాయుడు దంపతులను సన్మానించి అమ్మవారి ఫోటోలు బహుకరించారు. అనంతరం విజయనగరం బొబ్బిలి మాజీ పార్లమెంటు సభ్యులు బొత్స ఝాన్సీ లక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరే సాంప్రదాయం ప్రకారం ఈవో ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి ఫోటోలు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలపై అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో ప్రజలు అందరూ కూడా సుభిక్షంగా ఉండాలని, ఇప్పుడు కూడా కరువు పరిస్థితులు రాకుండా పంట పొలాలు నిత్యం సస్యశ్యామలముగా ఉండాలని వారు కోరారు. ఎంపీ గలిసెట్ అప్పలనాయుడు వెంట చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ పుచ్చర్ల పార్టీ త్రిమూర్తులు రాజు, చీపురుపల్లి మండల మాజీ అధ్యక్షురాలు రౌతు కాంతమ్మ, జనసేన చీపుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు, ఆలే కమిటీ చైర్మన్ నాగరాజు పొట్నూరు త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.. మాజీ పార్లమెంటు సభ్యురాలు బొత్స ఝాన్సీ లక్ష్మీ వెంట వైయస్సార్సీపీ చీపురుపల్లి ఇంచార్జ్ బొత్స సందీప్ వైయస్సార్సీపి నాయకులు ఇతని అనంతరం మీ సర్వహాల్ నాయుడు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు దండాలు జనార్ధన్ బెల్లాన వంశీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు బుద్ధ అప్పలనాయుడుకి మాతృ వియోగం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జాకేరు గ్రామ ఉప సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుద్ధ అప్పలనాయుడుకి మాతృవియోగం కలిగింది. అప్పలనాయుడు తల్లి బుద్ధ అప్పయ్యమ్మ (80) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు బుధ వారం స్వగ్రామమైన జాకేరులో ఆమెకు అంత్య క్రియలు నిర్వహించడం జరుగుతోందని కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మ తెలిపారు.

వీధికుక్కల అదుపునకు చర్యలు తీసుకుంటున్నాం : కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం : నగరంలో వివిధ ప్రాంతాలలో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలను అదుపులోకి తీసుకొని వాటికి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు మరియు ఎన్టీ రాబిస్ వ్యాక్సిన్ వేయించే కార్యక్రమాలను చేపడుతున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఆయన ఆదేశాలతో మంగళవారం వివిధ ప్రాంతాలలో ప్రత్యేక సిబ్బంది కుక్కలను అదుపులోకి తీసుకున్నారు. వాటిని కొత్తపేటలో ఉన్న డాగ్ స్టెరైజ్ సెంటర్ కు తరలించి వేశారు. అక్కడ సంతాన నిరోధక శస్త్ర చికిత్స అనంతరం ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి ఆరోగ్యంగా ఉన్న కుక్కలను ఎక్కడి నుంచి అదుపులోకి తీసుకున్నారో మరలా అక్కడే విడిచి పెట్టే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయడం వల్ల కొంత మేర కుక్కల సంతానాన్ని నిరోధించగలిగామని చెప్పారు.

పన్ను కట్టకపోతే దుఖాణం బంద్... కుళాయి కనెక్షన్ కట్

విశాలాంధ్ర - విజయనగరం : పన్ను చెల్లించని దుకాణాలను కొన్నింటిని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది సీజ్ చేశారు. పన్ను వసూలు ప్రక్రియలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలతో మంగళవారం ఆస్తిపన్ను బకాయిల వసూళ్ళను చేపట్టారు. అయితే కొంతమంది బకాయి దారులు ఇప్పటివరకు ఇంకా చెల్లించకుండా తాత్సారం చేయడంతో రెడ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో కొన్ని దుకాణాలను మూసివేయించారు. అలాగే గృహ ఆస్తి పన్ను దారులు పన్నులు చెల్లించన వారి 20 కులాయి కనెక్షన్లను తొలగించి వేశారు. దీంతో కొంతమంది తక్షణమే స్పందించి పన్నులు చెల్లించేందుకు అంగీకరించారు. మిగిలిన వారు కూడా త్వరలోనే పన్నులు చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరాభివృద్ధికి ప్రజలు చెల్లించిన పన్నులే ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిస్తున్నప్పటికీ చాలామంది ఆస్తి పన్నులను, ఖాళీ స్థలముల పన్నులను, కొళాయి చార్జీలను చెల్లించలేదని అన్నారు. దీంతో పన్ను వసూలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 8 సచి వాలయాలకు ఒక్కొక్కరు చొప్పున విభాగాధిపతులను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. అందరూ ప్రత్యేక కార్యచరణతో పన్ను వసూళ్ళను చేపడుతున్నారన్నారు. ప్రజలు కూడా సహకరించి పన్నులను చెల్లించి నగర అభివృద్ధికి, ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు సహకరించాలని కోరారు.

జిన్నాంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని జిన్నాం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమం కి వ్యవసాయ సహాయ సంచాలకులు కే మహారాజా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి గోవిందమ్మ ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్ వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి లు హాజరై వారు మాట్లాడుతూ రైతులు రాబోయే కాలంలో పిఎండిఎస్ విధానంలో నువ్వు పంట తో పాటు ఇతర రకాల విత్తనాలు వినియోగించడం వల్ల నేల సారవంతం అవుతుందని, భూ పోషకాల ను పెంచే సూక్ష్మజీవుల పెంపు జరుగుతుందని, దాని ద్వారా ఎరువులు వినియోగం తగ్గించవచ్చునని తెలిపారు. ఎరువుల వినియోగం మరియు వాటి మీద ప్రభుత్వం ఇచ్చే రాయితీ వివరాలు తెలిపి రైతులు పంటకు అవసరమగు ఎరువులు వాడాలని తెలిపారు అనంతరం గోవిందమ్మ మాట్లాడుతూ నువ్వు పంట యాజమాన్యం కిచెన్ గార్డెన్ మరియు హెూం కంపోస్టింగ్ విధానాలు మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ సూర్యారావు గ్రామ రెవెన్యూ అధికారి శ్రీరామ్ పవన్ మరియు రైతులు పాల్గొన్నారు. అనంతరం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం ర్యాలీ నిర్వహించారు.

హుద్ హుద్ గృహ సముదాయాల వద్ద మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర -విజయనగరం : నగరంలోని 19వ డివిజన్, లంకాపట్నం ప్రాంతంలో ఉన్న హుద్ హుద్ గృహ సము దాయాల వద్ద సంపూర్ణ మౌలిక వసతులు కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టినట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు బోర్లు ఏర్పాటు, విద్యుత్ దీపాలు అమరిక వంటి ప్రక్రియలను చేపట్టారు. రేపటికల్లా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. వాస్తవానికి ఈ మధ్య డివిజన్ పర్యటనలో భాగంగా లంకాపట్నంలో ఉన్న హుద్ హుద్ ఇళ్ల సముదాయ ప్రాంతంలో కమిషనర్ పర్యటించారు. ఈ నేపథ్యంలో స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. దీంతో ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని కమిషనర్ మాట ఇచ్చారు. దాని ప్రకారం ఈరోజు వివిధ పనులు చేపట్టారు. 20 విద్యుత్ దీపాలకు గాను 15 విద్యుత్ దీపాలను అమర్చారు. 3 బోర్ వెల్స్ ఏర్పాటుకు గాను రెండు బోర్వెల్స్ ను సమకూర్చారు. చుట్టుపక్కల ప్రాంతాలలో తుప్పలు, చెత్తాచెదారాలతో నిండి ఉండడాన్ని గమనించి తక్షణమే వాటిని తొలగించి పరిశుభ్ర వాతావరణ ఏర్పడే విధంగా చూడాలని ఉద్యాన శాఖ అధికారి ఉమా భరణి ని కమిషనర్ ఆదేశించారు. దీంతో ప్రత్యేక పారిశుధ్య బృందంతో తుప్పలు, చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రపరుస్తున్నారు.మిగిలిన పనులు రేపటికల్లా పూర్తి చేస్తామని కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ సందర్భంగా తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

రవీంద్రభారతిలో కాత్యాయినికు విశ్వశాంతి పురస్కారం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వ్యక్తిత్వ వికాస రంగం లో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తించి వారి సేవకు, ప్రతిభకు పట్టణానికి చెందిన కాత్యాయిని రాయవర పు (సునీత కాత్యాయని) శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక వారు హైదరాబాద్ రవీంద్రభారతి లో విశ్వశాంతి పురస్కారం తో సత్కరించారు,కాత్యాయనీ మీడియా సమావేశం లో మాట్లాడుతూ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ ఫ్యాషన్ డిజైనర్ అయ్యిన తాను పాఠశాలలో విద్యార్థుల నుండి కళాశాలలో యువతి యువకులు వరకు వాళ్ళ జీవితం బంగారు భవిష్యత్తు గా మారటానికి, పర్యావరణ సంరక్షణ,పెద్దల పట్ల ఏ విధం గా గౌరవంగా ఉండాలి ,సమాజంలో మన వంతు భాధ్యత, మానవత్వ విలువలు పెంచే దిశగా అనేక అంశాలు పై మోటివేషన్ చేస్తుంటాను అని, గతంలో సౌత్ ఇండియన్ ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు కూడా అందుకున్నాను. సమాజంలో యువతి యువకులు మంచి ఆలోచనతో, మంచి మార్గం లో నడవాలి అని నా వంతు ఒక చిన్న ప్రయత్నం చేస్తున్నానని మీడియా సమావేశం లో వివరాలు తెలిపారు. ఈ అవార్డు రావటం చాలా సంతోషం గా ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా డైరెక్టర్ వి.సముద్రపాల్గొన్నారు. భాను నరసింహమూర్తి, వడ్లమూర్తి శ్రీనివాసరాజు ,పాలడుగుల శ్రీనివాస్, నిడదవోలు కిషోర్ మరియు పలువురు కాత్యాయనీ ని అభినందించారు.

వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

- భారీ అన్నసమారాధన - పాల్గొన్న వేలాది మంది భక్తులు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని పాటూరు గ్రామ సమీపంలోని గాడి వారి కళ్లాలు (క్వారీ వద్ద) మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 19వ తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని చుట్టుపక్కల గ్రామాల భక్తులు వేకువ జామునుండే వసుపు,కుంకాలతో ధూప,దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోగా వేద పండితులు బొడ్డపాటి హరి శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తీర్థ మహోత్సవాన్ని పరిష్కరించుకొని జాకేరు వీరాంజనేయ భజన బృందం వారిచే భజనా కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే మధ్యాహ్నం 12గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించగా చుట్టుపక్కల గ్రామ ప్రజలు స్వామివారి అన్న ప్రసాదలను స్వీకరంచి స్వామివారి కృపకు పాత్రులైన్నారు.అదేవిధంగా మధ్యాహ్నం 3గంటల నుంచి ఎడ్ల పరుగు పందెం ప్రదర్శన నిర్వహించగా పోటీలలో గొలుపొందిన విజేతలకు కమిటీ వారు నగదు బహుమతులను అందజేశారు.అలాగే సాయంత్రం 5గంటల నుంచి సిద్ధి వినాయక బుర్రకథ బృందం వారిచే ప్రదర్శించిన బుర్రకథ ప్రదర్శన యువతను అలరించింది.ఈ తీర్థ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకుగాను చుట్టూ పక్కల గ్రామాలు ప్రజలకు తీర్థ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు.

పగడ్బంధీగా ఇంటర్ పరిక్షలు

విశాలాంధ్ర - కొత్తవలస : రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షల్లో భాగంగా విజయనగరం జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లను పగడ్బంధీగా నిర్వహిస్తోందని ఆర్డీఓ దాట్ల కీర్తి అన్నారు. కొత్తవలస మండలం తుమ్మికాపల్లి వద్దనున్న వాగ్దేవి కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను ఆమె మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా వసతులను, వైద్య, త్రాగునీటి సదుపాయాలను పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటిండెంట్లు పర్యవేక్షించాలని సూచించారు. ఆమె వెంట కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంటరావు, ఆర్ఐ రాజేష్, విఆర్ఓ రాధాకృష్ణ తదితరులున్నారు. ఇదిలా ఉండగా కొత్తవలస మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, భారత్ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, ప్రగతి జూనియర్ కళాశాల ఈ 4పరీక్ష కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు మొత్తం 875మంది విద్యార్థుల ఎంపికకు గానూ 32మంది విద్యార్థులు గైర్హాజర్ కాగా 843మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 225మందికి గానూ 6మంది గైర్హాజర్ కాగా, భారత్ జూనియర్ కళాశాలలో 212మందికిగానూ 9మంది, ప్రగతి కళాశాలలో 217మందికి గానూ 7మంది, వాగ్దేవి కళాశాలలో 221మందికి గానూ 10మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు తెలిపారు.

సంగమేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - వంగర : సంగాంలో వెలసిన శ్రీ సంగమేశ్వర స్వామి శివరాత్రిజాతర మహోత్సవ సందర్భంగా ఏడు రోజులు జాతరసందర్భంగా శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించే భక్తులు టిక్కెట్ హుండీలో వచ్చే ఆ ఆదాయము.మరియుడోనార్స్ .ప్రసాదాలనుండి వివిధ రూపంలో స్వామివారికి వచ్చే ఆదాయము 7 లక్షల 65వేల 908 రూపాయలు వచ్చినట్లు.ఆలయ చైర్మన్ బోన్ ఆనందరావు మరియు ఈవో శ్యామలరావు తెలిపారు.ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలోబొడ్రోతు శ్రీనివాసరావు ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతిరావు తదితరులుపాల్గొన్నారు.

పీటీసీలో న్యాయశాస్త్ర విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పోలీసు శిక్షణ కళాశాలలో (పీటీసీ)న్యూ క్రిమినల్ లాస్అనే అంశంపై న్యాయ శాస్త్రం ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డి.రామ చంద్రరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రిమినల్ ప్రొసీజర్, ఎవిడెన్స్ యాక్ట్, ఇంటరాగేషన్ టెక్నిక్స్, కొలాబరేషన్ బిట్వీన్ లా ఎన్ఫోర్స్మెంట్ అండ్ లీగల్ ప్రాక్టీషనర్స్ తదితర అంశాలు న్నాయి. శిక్షణ అనంతరం మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు ధృవ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.వి.అప్పారావు, డీఎస్పీ శ్రీకాంత్, డీ ఎస్పీ రమేష్, పలువురు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో కాలంరాజుపేట గ్రామం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం మహిళా దినోత్సవం సందర్భంగా న్యూట్రీయన్స్ మిల్లెట్స్ తో వంటలు చేసి గర్భవతులకు మరియు మదర్స్ కు డెమోస్ట్రేషన్స్ చేసి చూపించడం జరిగింది అని సిడీపీఓ రాజ్యలక్ష్మి తెలిపారు. వూనువలస, చినపాలవలస, జే.కొత్తవలస అంగన్వాడీ కేంద్రం పరిశీలించడం జరిగింది అని తెలిపారు .తన తో పాటు అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు అని సిడీపీఓ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో విలేకర్లతో తెలిపారు.

మామిడి రైతులకు సబ్సిడీపై కవర్లు మంజూరు

విశాలాంధ్ర - చీపురుపల్లి : మామిడి పండించే రైతులకు ఈ ఏడాది ప్రభుత్వం సబ్సిడీ ధరపై కవర్లు మంజూరు చేస్తుందని చీపురుపల్లి మండల హార్టికల్చర్ అధికారి సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం నాడు చీపురుపల్లి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మామిడి పండించే రైతులకు ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా మామిడి పిందే దశ నుండి రక్షణ కల్పించిన కొరకు సబ్సిడీ ధరలపైన కవర్లను మంజూరు చేస్తున్నామన్నారు. మామిడి రైతులు కబుర్లను ఉపయోగించడం వలన మెరుగైన లాభాలను సాధించగలరని ఆయన వివరించారు. ప్రత్యేకించి బంగినపల్లి సువర్ణ రేఖ పలుకులు వంటి రకాల మామిడికాయలకు మామిడి పిందే నిమ్మకాయ సైజు దశలో ఉన్నప్పటి నుంచి కబురు వినియోగించడం వలన చీడపీడల నుండి మామిడి పంటకు రక్షణ లభిస్తుంది అన్నారు. పిల్లల దశలోనే కవర్లను కట్టడానికి రైతుకు లేబర్ ఖర్చు అయినప్పటికీ మామిడి సాగులో భాగంగా పలుమార్లు చేయవలసిన మందుల పిచికారి ఖర్చులు తగ్గుతాయని ఆయన తెలిపారు. సహజంగా సూర్యరశ్మి నుండి లభించే శక్తితో పాటు కవర్లలో మామిడికాయలను భద్ర పరచడం ద్వారా ఇటువంటి మచ్చలు పురుగులు లేకుండా క్వాలిటీ దిగుబడితో మామిడి పంట రైతుకు లభిస్తుందన్నారు. మామిడి పంటను పది రోజుల ముందు కోతకు సిద్ధం చేసినప్పుడు కవర్లను తొలగించే ప్రక్రియ చేపట్టా లన్నారు. ఈ విధానం ద్వారా మామిడికాయలు క్వాలిటీతో పాటు రుచిని కూడా అందిస్తాయని ఆయన వివరించారు. ఒక ఎకరాకు నాలుగు వేల కవర్లు అవసరం కాగా 50% సబ్సిడీ పైన రెండు రూపాయల విలువగల ఒక్కో కవరుని రూపాయి కు మాత్రమే ప్రభుత్వం అందజే స్తుందన్నారు. మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘము ద్వారా ఎక్కడ పంటకు అవసరమైన నాలుగువేల కవ ర్లను సబ్సిడీ ధర పైన 4 వేల రూపాయలకే రైతులు పొందవచ్చునన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా కొనుగోలు చేసిన బిల్లులను కూడా అనతిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కవర్లు అవసరమైన రైతులు భూమికి సంబంధించిన వన్ బి,ఆధార్, బ్యాంక్ అకౌంట్, వివరాలను రైతు భరోసా కేంద్రాలకు సమర్పించి తమ సిబ్బంది ద్వారా సబ్సిడీల మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన వివరించారు. ఇప్పటికే గ్రామాల వారీగా మామిడి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పేరుపి విహెచ్ఎ ఆర్ సోనియా, పెదనాడపల్లి విహెచ్ఏఎం యామిని దివ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రూ.15 కోట్ల ఇంటి పన్ను బకాయిలు

రూ.18 కోట్లకు గానూ ఇప్పటి వరకు రూ.3 కోట్లు వసూలు
నెలాఖరులోగా లక్ష్యం పూర్తి చేస్తాం : డీపిఓ వెల్లడి
కొత్తవలస మండలంలో పర్యటించిన డీపిఓ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కొత్తవలస : విజయనగరం జిల్లాలోని 770 పంచాయతీ గ్రామాల్లో ఈ ఏడాది రూ.15కోట్లు, గతేడాది బకాయిలు రూ.3కోట్లు కలుపుకొని రూ.18కోట్లకు గానూ ఇంతవరకూ రూ. 3కోట్ల వరకూ గ్రామపంచాయతీల సిబ్బందిచే వసూలు చేసామని మిగతా రూ.15 కోట్ల ఇంటి పన్ను బకాయిలున్నాయని జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ) టీ. వెంకటేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కొత్తవలస మండలంలో డిపిఓ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీ పరిధిలో సతశాతం ఇంటి పన్నులు వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మార్చి నెలాఖరు నాటికి శత శాతం బకాయిలను వసూలు చేసే దిశగా పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశామన్నారు. ముందుగా ఈఓపిఆర్డి శ్రీదేవితో కలసి నిమ్మలపాలెంలోని చెత్త నుండి సంపద తయారీ (ఎస్ డబ్ల్యూ పిసి) కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఇంటింటి నుంచి చెత్త సేకరించెందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగా క్లోజ్ లీ మానిటరింగ్ విధానంలో జిల్లాలో 150 పంచాయతీలను ఎంపిక చేశామని డిపిఓ స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా 600 ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలు వినియోగంలోకి వచ్చాయన్నారు. అనంతరం కొత్తవలస మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని డిపిఓ సందర్శించారు. ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యంపై పంచాయతీ కార్యదర్శి శైలజ, బిల్ కలెక్టర్లు శ్రీను, రమేష్ లతో డిపిఓ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ ఏడాది, పాత బకాయిలతో కలుపుకొని కొత్తవలస మేజర్ పంచాయతీ గ్రామాల్లో ఇంతవరకు రూ.40,64339లు వసూలు చేశామని డిపిఓ కు పంచాయతీ సిబ్బంది తెలియజేశారు. స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి మిగతా బకాయిలను వసూలు చేయాలని డిపిఓ ఆదేశించారు.

సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారు : డిప్యూటీ మేయర్ శ్రావణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సామాజిక సేవలోఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. మంగళవారం ఉల్లి వీధి సంఘం కార్యాలయంలో జరిగిన శ్రీ వాసవి ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంనకు కోలగట్ల శ్రావణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా సామాజిక సేవలోను ముందుంటారని అన్నారు. విజయనగరం ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ,హాస్టల్ భవనం నిర్మాణం చేయడం,వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, నిరుపేద ఆర్యవైశ్య మహిళలకు వివాహం చేయుటకు ఆర్థిక సహాయం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇవి ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. సంఘం అధ్యక్షులు చెన్నయశెట్టి మాట్లాడుతూ తమ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సభకు తెలియజేశారు. కార్యదర్శి సీతారామయ్య శెట్టి మాట్లాడుతూ సంఘము యొక్క గణాంకాలను తెలిపారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులను సభకు పరిచయం చేస్తూ, అధ్యక్షునిగా వి.వి.సత్యనారాయణ(ఏడుకొండలు), కార్యదర్శి పచ్చిగుళ్ల రామారావు, కోశాధికారి వళ్ళంపాటి ఉపేంద్ర లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రావణిని సత్కరించారు. ప్రాజెక్ట్ చైర్మన్లుగా చెన్నా బుచ్చి జనార్ధనరావు, కొల్లా వెంకటరాజు, కట్టమూరి రత్నారావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పట్టణఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్, వుడాకాలని, తోటపాలెం, ఫూల్ బాగ్, కస్పా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంఘం అభివృద్ధికి తోడ్పడుతున్న సభ్యులను సత్కరించారు.

చదివేటప్పుడు కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి

మానసిక కౌన్సిలర్ డాక్టర్ గేదెల సత్తిబాబు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : చదివేటప్పుడు కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని మానసిక కౌన్సిలర్ డాక్టర్ గేదెల సత్తిబాబు అన్నారు. పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల వారి సౌజన్యంతో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని భయాన్ని ఏ విధంగా అధిగమించుకోవాలో మంగళవారం ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థులతో సమయాన్ని ఏ విధంగా సమయపాలన పాటించాలో క్రమశిక్షణ కలిగి ఉండాలని ఏదైనా నేను సాధిస్తాను అనే పాజిటివ్ మైండ్ తో ఉండాలని ప్రతి వ్యక్తికి పవర్ ఫుల్ వెపన్ మన మైండ్ సెట్ అని క్షుణ్ణంగా వివరించి ఆటపాటలు ఉదాహరణలతో అవగాహన కల్పించారు. ఏదైనా ఒక పని ప్రారంభించేటప్పుడు పెద్దగా పెద్దపనితో గోల్ పెట్టుకోవాలని చిన్నచిన్నగా ఆ పని ప్రారంభించాలని ఉదాహరణతో తెలియజేశారు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు టీచర్లకు లోబడి వారిచ్చే సలహాలను పాటించి విద్యార్థి దశలో చదువుకునేటప్పుడు ప్రతి విషయం పట్ల కొత్త కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఇష్టపడుతూ ముందుకు వెళ్లాలని అట్టి విధంగా వెళ్తే విజయాలు మీ వెంట వస్తాయని కష్టంగా దేని చూసినా ఇబ్బందికరంగా ఉంటుందని అదేవిధంగా భయం అనేది నిన్ను. బలహీనపరుస్తుంది తప్ప నిన్ను భయం ఎప్పుడూ బలపరచుదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల్లో బాలమణి,స్వప్న, సత్యవేణి,శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న అమ్మవారి ఆలయాలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మూడవరోజు అమ్మవారికి అక్కా చెల్లెలుగా చెప్పుకుంటున్న భగీరథమ్మ సంతాన లక్ష్మి కోట దుర్గమ్మ అసిరితల్లమ్మ దేవతలకు భక్తులు పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం తెల్లవారు జాము నుండే ఆలయాల వద్ద భక్తులు తమ మ్రొక్కులు చెల్లించేందుకు బారులు తీరారు. బుధవారం ఉదయం నుండి కొత్త గౌడు వీధిలో గల కోటదుర్గమాలయం వద్ద భక్తులు అమ్మవారిని దర్శించుకుని మ్రొక్కులు చెల్లించుకున్నారు. చీపురుపల్లి అమ్మవారి జాతరలో అమ్మవారికి అక్కా చెల్లెలుగా పిలువబడే భగీరదమ్మ సంతా లక్ష్మి కోటదుర్గమ్మ అసిరి తల్లి అమ్మ దేవతలకు మహిళలు పసుపు కుంకాలు ఇస్తూ మ్రొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.. సాంప్ర దాయ బద్ధంగా అమ్మవారి అక్కాచెల్లెళ్ల ఆలయాలకు మహిళలు పసుపు కుంకుమలు చెల్లించుకునేందుకు మృక్కులు చెల్లించుకునేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు... భక్తులు తాకిడితో ఆలయాల వద్ద ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చీపురుపల్లి డిఎస్పిఎస్ రాఘవులు చీపురుపల్లి ఎస్ఐ ఎల్ దామోదర్ రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు..

కూటమి పాలనకు ఇది చెంపపెట్టు : వైకాపా జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

విశాలాంధ్ర - చీపురుపలి : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ఓటమి పాలు కావడం, స్వతంత్ర అభ్యర్థి గాదె శ్రీనివాసుల నాయుడు విజయం సాధించడం కూటమి ప్రభుత్వ పాలనకు చెంపపెట్టు లాంటిదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. మంగళవారం నాడు చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికల్లో (ఇండిపెండెంట్)అభ్యర్థి గాదె శ్రీనివాసులనాయుడు గారు ఘనవిజయం సాధించినందుకు అతనికి ముందుగా అభినందనలు తెలియజేసుకుంటూ, ఉత్తరాంధ్రలో ఈ ఎన్నిక విజయం అనేది 8 నెలలు చంద్ర బాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిది అని జిల్లా వైస్సార్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు, ఇది చంద్రబాబు ప్రభుత్వం మీద ఉద్యోగులు తీవ్ర వ్యతిరేకతకి నిదర్శనం అని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉద్యోగులే కాదు 8 నెలల చంద్రబాబు పరిపాలన మీద అన్ని వర్గాలు కూడా విసుగు చెందాయ్ అని ఉద్యోగులకు హామీ ఇచ్చిన రద్దు కాని, ఇతర ఉద్యోగులకు రావలిసిన ఇంక్రిమెంట్ లు ఇవ్వక పోవడం వంటి చర్యల పట్ల ఉద్యోగుల నుండి వ్యతిరేకత కనబరిచారు అన్నారు. నిరుద్యోగులు కు 20 లక్షల ఉద్యోగాలు హామీ ఇచ్చి అమలు చేయక పోవడం నిరుద్యోగులు గమనిస్తున్నారు అన్నారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవు సరి కదా రైతులకు రైతు భరోసా కూడా లేదు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడంతో ప్రజలకు కూటమి ప్రభుత్వ పాలన పట్ల వ్యతిరేకత కలిగిందన్నారు. గ్రూప్ 2 ఎక్జామ్ లో నిరుద్యోగ యువత లో వ్యతిరేకత,మహిళలకు నెలకు 1500 లేదు,చదువుకున్న పిల్లలకు అమ్మఒడి పథకం లేదు, మహిళకు ఉచిత బస్సు లేదు అని అన్నారు., అందుకే రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు చంద్ర బాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ కూటమి ప్రభుత్వానికి బుద్ది చెప్పారు అని ఆయన అన్నారు. తెలుగుదేశం మంత్రుల నుంచి మండల, గ్రామ స్థాయి నాయకులు ప్రతి ఉపాధ్యుడు వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం బలపరిచిన రఘువర్మని గెలిపించమని స్కూల్స్ కి వెళ్లి, పోలింగ్ బూతులు దగ్గర పసుపు కండువాలు వేసుకొని కాళ్ళ వేళ్ళా బ్రతిమాలిన ఉపాధ్యాయ వర్గాలు ప్రభుత్వం మీద తమకు వున్న వ్యతిరేకతను ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా నిరూపించారని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు విమర్శలు చేసారు.